
కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్‌కుమార్, ఎమ్మెల్యేలు వివేకానంద్, మర్రి రాజశేఖర్‌రెడ్డి,డాక్టర్ కే. సంజయ్

దుండిగల్ : రక్తదానం చేస్తున్న బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకుడు, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, తదితరులు

బాలానగర్: కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, బీఆర్ఎస్ నాయకులు

ఆనందోత్సాహాలతో కేటీఆర్ జన్మదిన వేడుకలు

బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్) జన్మదిన వేడుకలను బుధవారం గులాబీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. పలు ఆలయాల్లో కేటీఆర్ నూరేండ్లు జీవించాలని పూజలు చేశారు. పలుచోట్ల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మేయర్లు, కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున పాల్గొన్నారు.
– శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్స్ బృందం

- పెద్ద ఎత్తున పాల్గొన్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు
- మొక్కలు నాటిన నాయకులు
- పలుచోట్ల రక్తదాన శిబిరాలు
- కేక్ కట్ చేసి సంబురాలు

దుండిగల్ : శంభీపూర్‌లో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ తదితరులు

కేటీఆర్‌కు మొక్క అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లిలో కేక్ కట్‌చేస్తున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

గండిమైసమ్మలోని బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకుంటున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

కేపీహెచ్‌బీ కాలనీ : బాలాజీనగర్ డివిజన్‌లో జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ పగుడాల శిరీష, మాజీ కార్పొరేటర్ బాబురావు, తదితరులు

మియాపూర్: వివేకానందనగర్ డివిజన్‌లో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ రోజాదేవిరంగారావు, బీఆర్ఎస్ నాయకులు

మూసాపేట : మూసాపేటలో కేక్ కట్ చేస్తున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, తదితరులు

బాలానగర్ డివిజన్‌లో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

కొండాపూర్ : చందానగర్‌లో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ రోజాదేవి, మాజీ కార్పొరేటర్ సాయిబాబా తదితరులు

బాలానగర్: ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ భాగ్యశ్రీగార్డెన్‌లో మొక్క నాటుతున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ఫతేనగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మొక్కలు నాటి కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

అభివృద్ధికి నిధులు కేటాయించండి..

- జడ్సీ అపూర్వచౌహాన్‌కు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ వినతి


కూకట్‌పల్లి జడ్సీ అపూర్వ చౌహాన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, జూలై 24 : కూకట్‌పల్లి నూతన జడ్సీగా నియామకమైన ఐఏఎస్ అధికారి అపూర్వ చౌహాన్‌ను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని కూకట్‌పల్లి పార్ట్, వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై జడ్సీతో చర్చించారు. మౌలిక వసతుల కల్పనకు తగిన నిధులను కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. పెండింగ్ పనులను పూర్తి చేయటంతో పాటు వర్షాకాలం నేపథ్యంలో ఎక్కడా ముంపు సమస్యలేకుండా, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చూడాలని ఎమ్మెల్యే జడ్సీని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ ఇంజినీరింగ్ సహా పలు విభాగాల అధికారులతో కలిసి తన నివాసంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని, అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

బోనాలను ప్రశాంతంగా నిర్వహించాలి : డీసీపీ

బాలానగర్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు సూచనలు చేస్తున్న డీసీపీ సురేశ్‌కుమార్

కుత్బుల్లాపూర్, జూలై 24 : ప్రజలు బోనాల ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకునేలా భద్రత ఏర్పాట్లను కట్టుదిట్టం చేయాలని బాలానగర్ జోన్ డీసీపీ కె.సురేశ్‌కుమార్ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం బాలానగర్ జోన్ డీసీపీ కార్యాలయంలో ఎనిమిది పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, సిబ్బందితో డీసీపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ల వారీగా ఉన్న కేసులను తెలుసుకున్నారు. అనంతరం బోనాల ఉత్సవాలకు ప్రజలకు భద్రత కల్పించడంలో పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పి.సత్యనారాయణ, బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్, వివిధ పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పనుల పరిశీలన

మియాపూర్ , జులై 24 : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇండియన్ బ్యాంక్ నుంచి ఎల్లమ్మ చెరువు సర్ ప్లస్ నాలా వద్దకు రూ. 2 కోట్ల వ్యయంతో చేపడుతున్న యూజీడీ పైప్‌లైన్ పనులను బుధవారం కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. దెబ్బతిన్న తాగునీటి పైప్‌లైన్‌లను తక్షణమే మరమ్మతు చేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని సంబంధిత అధికారులను కోరారు.

నిబంధనల మేరకు వాహనాలు నడపాలి

సెంట్రల్ యూనివర్సిటీ ఆర్టీసీ బస్‌డిపోలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ అంజేయులు

శేరిలింగంపల్లి, జూలై 24: రోడ్లపై ట్రాఫిక్ నిబంధనలకు పాటిస్తూ వాహనాలు నడపాలని గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ అంజనేయులు అన్నారు. బుదవారం గచ్చిబౌలిలోని సెంట్రల్ యూనివర్సిటీ ఆర్టీసీ బస్‌డిపోలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రమాద రహిత వారోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్ల పాత్ర కీలకమైనదన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని పేర్కొన్నారు. బాధ్యాతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. కార్యక్రమంలో సెంట్రల్ యూనివర్సిటీ బస్‌డిపో మేనేజర్ మురళీధర్‌తో పాటు పలువురు డిపో అధికారులు, బస్ డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు వరం.. సీఎం సహాయ నిధి

కృష్ణవేణి కుటుంబసభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్, వెంకటేశ్వర్‌రావు

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 24 : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జీ బండి రమేశ్ అన్నారు. మూసాపేట డివిజన్‌కు చెందిన ఎపురాల కృష్ణవేణి ఆనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు దవాఖానలో చేరింది. అయితే చికిత్సకు ఆర్థిక స్థోమత లేక పోవడంతో ఆమె సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకున్నది. దాంతో కృష్ణవేణికి సీఎంఆర్ ఎఫ్ మంజూరైన రూ. 65 వేల ఎల్‌ఓసీ పత్రాన్ని బుధవారం బండి రమేశ్ ఆమె కుటుంబ సభ్యుల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆనారోగ్యంతో కార్పొరేట్ దవాఖానల్లో చేరిన పేదలకు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్‌తో చేయూత నందిస్తున్నదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జి. వెంకటేశ్వర్ రావు, మేకల రమేశ్, పాతపల్లి సాయిరామ్, కృష్ణ, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి మెదడువాపు వ్యాధి నిరోధక టీకా పంపిణీ

శేరిలింగంపల్లి, జూలై 24 : శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అధ్వర్యంలో గురువారం నుంచి ఆగస్టు 15 వరకు మెదడువాపు వ్యాధి నిరోధక టీకా వేయనున్నట్లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. 9 నెలల నుంచి 15 ఏండ్ల లోపు పిల్లలకు వ్యాక్సిన్ ఇవ్వను న్నట్లు పేర్కొన్నారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని 59 ప్రభుత్వ పాఠశాలలు, 62 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు వాక్సినేషన్ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మండలంలోని మొత్తం 26,478 మంది చిన్నారులకు టీకా వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

జీడిమెట్ల మీదుగా కొంపల్లికి బస్సులు నడపండి..

జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ అంజనేయులకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

దుండిగల్,జూలై 24 : కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కేపీహెచ్‌బీ,జేఎన్‌టీయూ నుంచి జీడిమెట్ల మీదుగా కొంపల్లి వరకు ఆర్టీసీ బస్సులు నడపాలని పలువురు బీజేపీ నాయకులు బుధవారం జీడిమెట్ల డిపో మేనేజర్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జేఎన్‌టీయూ నుంచి కేపీహెచ్‌బీ,జగద్గిరిగుట్ట, షాపూర్‌నగర్, జీడిమెట్ల పారిశ్రామిక వాడ మీదుగా దూలపల్లి, కొంపల్లి రూట్‌లో బస్సు సౌకర్యం లేక ప్రజలు, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్‌చార్జి కన్వీనర్ డాక్టర్ మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ జేకే శేఖర్‌యాదవ్, కార్పొరేటర్ రావుల శేషగిరి, సుభాశ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీరాములు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంఎస్ వాసు, విజయ్, మాలాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఇంజినీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 24 : న్యాక్, ఏఐసీటీఈ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఇంజినీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ.. జేఎన్‌టీయూ కూకట్‌పల్లి వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావుకు బుధవారం వర్సిటీ ప్రొటెక్షన్ ఫోర్స్ విద్యార్థులు వినతిపత్రం అందజేశారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్నడంతో ఇంజినీరింగ్ కళాశాలల్లో అదనపు ఫీజులు వసూలు చేస్తున్నారని, పుస్తకాలు, ప్లేస్మెంట్ సెల్, శిక్షణ కేంద్రాలు, ఇతర ఫీజుల పేరుతో ఒక్కొ విద్యార్థి నుంచి రూ.15 నుంచి రూ.50వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్, రెక్టార్‌లు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు రాహుల్, రామకృష్ణ, చందు, శివకృష్ణ, స్నేహిత్, రోహిత్, సాయి, అరవింద్, వంశీ ఉన్నారు.

13 మంది జూదగాళ్ల అరెస్ట్

జగద్గిరిగుట్ట, జూలై 24 : పేకాట ఆడుతున్న 13 మందిని పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. జగద్గిరిగుట్ట భూదేవిహిల్స్‌లోని ఓ ఇంట్లో కొంతకాలంగా పేకాట శిబిరం కొనసాగుతున్నది. సమాచారం అందుకున్న బాలనగర్ ఎస్ఓటీ పోలీసులు ఆ ఇంటిపై దాడి చేశారు. దాడిలో 13 మందిని అరెస్ట్ చేసి రూ. 70 వేలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేశారు.

కాంగ్రెస్‌లో చేరిక

దుండిగల్,జూలై 24 : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్) సమక్షంలో బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి సైదప్పకాలనీకి చెందిన పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులకు కేఎస్ఆర్ కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కిరణగౌడ్,నానిగౌడ్, రాజు, అనిల్, దామోదర్, సురేంద్ర, రాజీవ్ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

కొంపల్లిలో రాత్రికిరాత్రే డ్రైనేజీ అక్రమ కనెక్షన్లు..!

- పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు..
- చోద్యంచూస్తున్న అధికారులు
- నిరసన తెలిపిన కొంపల్లి మాజీ సర్పంచ్ జెమ్మిదేవేందర్

కొంపల్లి సెంట్రల్ పార్క్‌లో రాత్రికి రాత్రే డ్రైనేజీ కనెక్షన్లు కలిపిన చోట నిరసన తెలుపుతున్న మాజీ సర్పంచ్ జెమ్మి దేవేందర్

కుత్బుల్లాపూర్, జూలై 24 :కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ అక్రమ కనెక్షన్ల నిర్వాకం మూడు పువ్వులు.. ఆరుకాయలుగా సాగుతున్నది. గత కొన్ని రోజులుగా మున్సిపాలిటీ నుంచి ఏలాంటి అనుమతులు పొందకుండానే డ్రైనేజీల అక్రమ కనెక్షన్లు ఇష్టానుసారంగా ఏర్పాటు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం రాత్రి కొంపల్లిలోని సెంట్రల్ పార్క్ ఏరియాలో ప్రైవేట్ హస్టల్ నిర్వాహకుడు రాత్రికి రాత్రే బీటీ రోడ్డు తవ్వి అక్రమంగా హస్టల్‌కు డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వడం స్థానికంగా చర్చానీయాంశమైంది. దీనిపై స్పందించిన కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ బుధవారం డ్రైనేజీ అక్రమ కనెక్షన్ కలిపిన ప్రదేశం వద్ద నిరసన తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఇక్కడి ప్రజలు పొంగిపొర్లుతున్న డ్రైనేజీతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జన సామర్థ్యానికి తగినట్లుగా డ్రైనేజీ పైన్‌లైన్ లేకపోవడం, ఇతర బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టడంతో ఈ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా మారిందన్నారు. ఈ విషయమై కొంపల్లి మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇలాంటి తవ్వకాలపై అధికారులకు సైతం సమాచారం తెలియకపోవడం శోచనీయమన్నారు. అయితే కొందరు ప్రజాప్రతినిధులు అక్రమ నిర్మాణదారుల నుంచి పెద్దమొత్తంలో వసూలు చేసి జేబులు నింపుకుంటున్నట్లు ఆరోపణలున్నాయన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు.

అధికార, ప్రతిపక్షాలపై పోరాటానికి కమ్యూనిస్టులంతా ఏకం కావాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంసీపీఐ(యూ) పొలిట్‌బ్యూరో సభ్యుడు నాగభూషణం

మియాపూర్, జూలై 24 : ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ రెండు రోజుల సమావేశాలు మియాపూర్‌లోని ఎంఏ నగర్ పార్టీ కార్యాలయంలో బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఎంసీపీఐ(యూ) పొలిట్ బ్యూరో సభ్యుడు కాటం నాగభూషణం మాట్లాడుతూ కేంద్రంలోని అధికార బీజేపీ సహా ప్రతిపక్ష కాంగ్రెస్‌లకు వ్యతిరేకంగా పోరాడేందుకు కమ్యూనిస్టులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. బీజేపీతోనే కాకుండా కాంగ్రెస్‌తోనే దేశానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ప్రజాస్వామ్య పద్ధతిలో సాగటం లేదన్నారు. ఏంఏ నగర్‌లో 40 ఏండ్లుగా నివాసం ఉంటున్న పేదలకు ప్రభుత్వం ఇచ్చిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కార్పొరేట్ పార్టీలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులంతా ఏకమై పోరాడాలని నాగభూషణం పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ నేతలు మాదగోని రవి, ఉపేందర్‌రెడ్డి, వసం సుధాకర్, సుకన్య, వెంకన్న, హంసారెడ్డి, తుకారం నాయక్, కుమారస్వామి, రవి, జబ్బార్, రమేశ్, ప్రతాప్, వెంకన్న, చంద్రయ్య, బాపూరావు, మురళి, రాగసుధ, కళావతి, పుష్ప, భాగ్యమ్మ, సంధ్య, నాగార్జున, సావత్రి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం

కొండాపూర్, జూలై 24 : మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను బుధవారం హోప్ ఫౌండేషన్ చెర్మెన్ కొండ విజయ్‌కుమార్ ఘనంగా సన్మానించారు. కోట్ల విజయ్ భాస్కర్ స్టేడియంలో నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన చందానగర్ పీజేఆర్ స్టేడియం క్రీడాకారులను రూ.10 వేల నగదుతోపాటు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ... క్రీడల్లో ఉత్తమంగా రాణించే ప్రతి క్రీడాకారుడిని హోప్ ఫౌండేషన్ చేయూతనందించి ప్రోత్సహిస్తుందన్నారు. పథకాలు సాధించిన వారిలో డీ పూజిత, నటేశ్వర్, బాలాజీ, మహీర్, రాజు, రాయన్, వేదక, గీత, కృష్ణ, బిందు, రుత్విక్‌లు ఉన్నారు.

హోమ్ నుంచి తప్పించుకున్న బాలనేరస్తుడు

పట్టుకున్న పోలీసులు.. మైనారిటీ తీరడంతో రిమాండ్‌కు తరలింపు

దుండిగల్,జూలై 24 : బాలల ప్రత్యేక సదనం నుంచి తప్పించుకు తిరుగుతున్న బాలనేరస్తుడిని బుధవారం సూరారం పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ సిటీలోని యాకూత్‌పురా, మూర్తుజానగర్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్లా కుమారుడు మహ్మద్ అహ్మదుద్దీన్ అలియాస్ నాటి(18) 2023లో షెహనాయిజ్‌గంజ్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన ఓ దోపిడీ కేసులో నిందితుడు. అయితే అప్పటికీ అహ్మదుద్దీన్ మైనారిటీ తీరకపోవడంతో పోలీసులు గాజులరామారంలోని బాలురు ప్రత్యేక హోమ్‌లో చేర్పించారు. ఈ నేపథ్యంలో ఈనెల 15న అహ్మదుద్దీన్ హోమ్ అధికారుల కండ్లుకప్పి పారిపోయాడు. ఈ విషయాన్ని హోమ్ సూపరింటిండెంట్ నవీన్‌కుమార్ సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు అహ్మదుద్దీన్ కోసం గాలిస్తుండగా మంగళవారం రాత్రి చార్మినార్, చెత్తబజార్ వద్ద పట్టుబడ్డాడు. అదే సమయంలో అహ్మదుద్దీన్ మైనారిటీ తీరడంతో కోర్టులో హాజరుపరుచగా రిమాండ్ విధించింది.

కాంగ్రెస్ నాయకులు బీసీ డిక్లరేషన్ హామీని నిలబెట్టుకోవాలి

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 24 : కామారెడ్డిలో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. ఈ మేరకు బుధవారం కూకట్‌పల్లి తాసీల్దార్ కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు.

గాజులరామారంలో ఆవేక్ష డే కేర్ సెంటర్ ప్రారంభం

ఆవేక్ష డేకేర్ సెంటర్ ప్రారంభం అనంతరం చిన్నారులతో ఎస్ఆర్ మీనా

దుండిగల్,జూలై 24 : పారిశామిక వాడల్లో పనిచేసే కార్మికుల పిల్లల కోసం కాన్ఫిడరేషన్ ఆఫ్ విమెన్ ఆంత్రప్యూనర్స్ ఆఫ్ ఇండియా (సీవోఈడబ్ల్యూ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఆవేక్ష డే కేర్' సెంటర్‌ను బుధవారం గాజులరామారంలో ప్రారంభించారు. మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ రంగం ప్రధాన ఆర్థిక సంస్థ ఎస్ఐడీబీఐ(స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) పీడీఐ జనరల్ మేనేజర్ ఎస్ఆర్ మీనా,ఇన్ఫోసిస్ ఫౌండేషన్ అధినేత మనీషాసాబూ, స్వస్తిక్ బిహానీ పాల్గొని కేంద్రాన్ని ప్రారంభించారు. సుమారు 20 మంది చిన్నారులకు సెంటర్‌లో సంరక్షణ లభిస్తుందని, అందుకు తగిన సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలి

- కౌన్సిలర్ బాలామణి

దుండిగల్,జూలై 24 : స్థానికంగా చేపట్టే పలు అభివృద్ధి పనుల కారణంగా ఇబ్బందులు సహజమని, ప్రజలు సహకరించాలని బౌరంపేట్ గ్రామస్తులు, పాఠశాలల యాజమాన్యాలకు దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పీసరి బాలామణి విజ్ఞప్తి చేశారు. బుధ వారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ బౌరంపేట్‌లోని బొడ్రాయి నుంచి భ్రమరాంబ,మల్లన్నగుడి వరకు ప్రధాన రహదారి దెబ్బతిన్న కారణంగా మున్సిపల్ కమిషనర్ బౌరంపేట్‌లో పర్యటించి రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారని తెలిపారు. బుధవారం మరమ్మతులు ప్రారంభించినట్లు తెలిపారు. గండిమైసమ్మ నుంచి బౌరంపేట వచ్చే వాహనాలు ఫొటో స్టూడియో నుంచి కుడివైపు తీసుకొని డబుల్ బెడ్రూమ్ బిల్డింగ్స్ ఎడమవైపు నుంచి క్రీక్ స్కూల్ మీదుగా ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులో శంభీపూర్ వెళ్లాలని, అదేవిధంగా శంభీపూర్ నుంచి బౌరంపేట బొడ్రాయి, డీపీఎస్ స్కూల్ మీదుగా ప్రగతినగర్ కమాన్ నుంచి గండిమైసమ్మకు వెళ్లాలని కౌన్సిలర్ వాహనదారులకు సూచించారు.